తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 11 అక్టోబర్ 2025
పేజీలు : 08





# బూతు మాస్టర్..

## చంపిస్తా.. నరికిస్తా

- వియ్యంకుడి అండతో సామాన్యుడిపై దండయాత్ర
- ప్రభుత్వ ఉపాధ్యాయుడి పరుష భాష
- మాటకు ముందు.. తర్వాత చంపేస్తానంటూ బెదిరింపులు
- మంత్రులు, పోలీసులు తన వెనుక ఉన్నారంటూ అహంకారం
- తాను చెప్పినట్టే వ్యాపారం నడవాలని హుకుం

**ఖమ్మంలో ఎన్నడూ లేనివిధంగా ఓ బూతు మాస్టర్ బజారు రౌడీయిజం బయటికొచ్చింది. అతని భాష విన్నవారు ఎవరైనా టీచరా.. చీటరా అనే అనుమానం కలగక మానదు. పరుష పదజాలంతో విరుచుకుపడటమే కాకుండా ఓ మంత్రి.. పోలీసులను తన వెనుక ఉన్నారంటూ వారిని సైతం వివాదంలోకి లాగే ప్రయత్నం చేసాడు. విచిత్రమేమిటంటే.. విధుల్లో ఉండాల్సిన ఉపాధ్యాయుడు వీధిలో ఎందుకున్నాడనేది ఇప్పుడు ప్రశ్న..!**

**ఖమ్మం (జనంసాక్షి) :**

టి.లక్ష్మణ్ నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. వియ్యంకుడి పొలిటికల్ పవర్ ఉపయోగించి ఖమ్మంలోని డిఈఓ కార్యాలయంలో ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్‌గా డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నాడు. అంతటితో ఆగకుండా క్రాకర్స్ వ్యాపారంలోకి అడుగు పెట్టాడు. క్రాకర్స్ వ్యాపారం తాను చెప్పినట్లుగా నడవాలని హుకుం జారీ చేసాడు. ఇతరుల షాపుపై పడి దౌర్జన్యం చేసాడు. తనకు రాజకీయ అండ ఉందని నరికేస్తా.. చంపేస్తానంటూ బెదిరింపులకు దిగాడు. క్రాకర్స్ వ్యాపారస్థులు భయభ్రాంతులకు గురయ్యేలా వ్యవహరించాడు. తన వద్ద రౌడీ గ్యాంగ్ ఉందని వాళ్లని షాపుల వద్దకు పంపి అన్ని పగలకొట్టిస్తానని బెదిరించసాగాడు. మంత్రులు, పోలీసులు తన వెనుక ఉన్నారంటూ ఏ సంబంధం లేని వారిని వివాదంలోకి లాగి వారిని బద్నాం చేయసాగాడు. అతని వియ్యంకుడు ముదిగొండ సొసైటీ చైర్మన్‌గా ఉండటంతో లక్ష్మణ్ అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందనే చర్చ జరుగుతుంది.



### హవ్వా.. తుమ్మల ఇలాకాలో..!

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్ద క్రమశిక్షణ తప్పిన వారికి చోటు ఉండదు. ఇంతటి వివాదాస్పద వ్యక్తి పట్ల మంత్రి తుమ్మల చర్యలకు ఆదేశించాల్సిన అవసరం ఉంది. అనుమతులు రద్దు చేపిస్తానని చెబుతున్నాడంటే ప్రభుత్వ ఉపాధ్యయుడైన వ్యక్తి నడి రోడ్డుపై బాహాబాహీకి దిగి వీధి రౌడీ లాగా వ్యవహరిస్తాడంటే ఎవరిని చూసుకొని ఆ ధీమా అనేది అంతు చిక్కడం లేదు. రౌడీయిజాన్ని వృత్తిగా మార్చుకున్న వారిని అణచివేస్తున్న ఖమ్మం పోలీసులు ఇతని ఆడియో, వీడియోని పరిశీలించి సుమోటోగా కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం రోజు విధుల్లో ఉండాల్సిన వ్యక్తి ఆ సమయంలో క్రాకర్స్ షాపులో ఎందుకు ఉన్నాడు? ఎలా ఉన్నాడనే ప్రశ్నలు వస్తున్నాయి. అన్ని సక్రమంగా నిర్వహణ జరగాలని ఐఏఎస్ అధికారిని డిఈఓగా నియమిస్తే సోమవారం సెలవు పెట్టకుండా, విధులకు హాజరు కాకుండా ఎవరి అనుమతితో బజారులో పంచాయితీకి దిగాడనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

### ఖమ్మంలో మొగ్గలు తొడుగుతున్న రౌడీయిజం?

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు ఈ స్థాయిలో వివాదాలు సృష్టించడం మొదటిసారి. ఎలాంటి అధికారం లేకపోతేనే ఈ స్థాయిలో వ్యవహరిస్తున్న ఈ 'మాస్టర్'.. ఒకవేళ ఇతని వియ్యంకుడికి అధికారం దక్కితే ఖమ్మంలో రౌడీ రాజ్యం రాకమానదనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికే వియ్యంకుడు ముదిగొండ నుంచి వచ్చి ఖమ్మంలో రాజకీయం మొదలు పెట్టి భూ పంచాయితీల్లో జోక్యం చేసుకుంటున్నట్టు సమాచారం. ట్రాఫిక్ సిఐని బదిలి చేయించానని తనతో పెట్టుకున్న పోలిసులు ఉద్యోగం చేయలేరని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నాడు. తన సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళ సిఐని అర్బన్ పిఎస్‌కు తీసుకొచ్చి ఆ పరిధిలో ఉన్న వివాదాస్పద భూ పంచాయితీల్లో జోక్యం చేసుకుని పుష్టిగా పోలిస్ స్టేషన్ ని కంట్రోల్ లో పెట్టుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. బిఆర్ఎస్‌తో అంటకాగిన సదరు మహిళ సిఐ ఇప్పుడు కులం కార్డుతో మళ్లీ పోస్టింగ్ కోసం ఇతడిని ఆశ్రయించినట్టు వినికిడి. ఇప్పటికే ఇతని



తీరుతో యూనిఫార్మ్ తొడిగిన పోలీసులు అభద్రతలో ఉన్నారు. వక్ఫ్ బోర్డ్ భూముల విషయంలో జోక్యం చేసుకుంటున్నట్టు సమాచారం. ఇలాంటి అంశాల్లో జోక్యం చేసుకుని, ఇలాంటి వారిని పక్కన పెట్టుకొని మాజీ మంత్రి 50 వేల ఓట్ల తేడాను చవిచూసాడని ప్రస్తుత రాజకీయ నాయకులు గుర్తెరగాలి. ఇలాంటి వారితో లోకల్ రాజకీయాలు తలకిందులయ్యే అవకాశం ఉంది. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లోనూ ఈ ప్రభావం మెండుగా కనిపించే ఛాన్సుంది. క్రమశిక్షణకు మారు పేరైనా మంత్రి తుమ్మల ఇలాంటి కలుపు మొక్కలు పీకి పారేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

---

## సీఎం సహాయనిధి
# పేదలకు వరం



**హాలియా, అక్టోబర్ 10 జనంసాక్షి :** నాగార్జునసాగర్ నియోజక వర్గం ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు శుక్రవారం నాగార్జునసాగర్ నియోజక వర్గంలో వివిధ మండలాలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి సీఎం సహా నిధి కింద మంజూరైన 13 మంది బాధిత కుటుంబాలకు 4లక్షల 15వేల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి వరంలాంటిందని అన్నారు.

# నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ నిర్వహణ

**హాలియా, అక్టోబర్ 10 జనంసాక్షి :** హాలియా మున్సిపల్ కార్యాలయ పరిధిలో శుక్రవారం నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనధికార వ్యర్థ సేకరణకారులు అనగా కాగితాలు, ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను సేకరించి జీవనోపాధి పొందుతున్న వారిని గుర్తించడానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర సామాజిక న్యాయం అధికార పరిరక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నమస్తే పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వ్యర్థ సేకరణకారులకు గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆరోగ్య బీమా, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా వీరికి ఇతర ఆర్థిక వనరులు సృష్టించుకునే అవకాశాలు కూడా కల్పించబడతాయని కమిషనర్ వివరించారు. క్యాంప్ లో సిబ్బంది వారికి ఈ పథకం యొక్క ఉద్దేశ్యాలు, లాభాలు, నమోదు ప్రక్రియ మొదలైన విషయాలను వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, అలాగే వ్యర్థ సేకరణకారులు పాల్గొన్నారు.





మెయిన్‌లో..

# మా వాటాని అడ్డుకుంటారా..!

ఆగ్రహించిన బీసీ నాయకులు రాస్తారోకో

# ఆలస్యంగా జీతాలు

ఆసుపత్రి ఎదుట ఉద్యోగుల మౌన ప్రదర్శన



మెయిన్‌లో..



## దివ్యాంగులకు రెడ్డిస్ ఫౌండేషన్ ద్వారా
# సహాయ సహకారాలు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి):** స్వయం ఉపాధి కల్పన కొరకు డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ మండల పరిధిలోని వికలాంగులకు సహాయం చేసి జీవితంలో స్థిర పడడానికి చేయూతను అందించడం కొరకు మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం లో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో వారు తీసుకున్న యూనిట ్లపై అవగాహన కల్పించారు. దివ్యాంగులు ఎవరిపై ఆధార పడకుండా స్వయంగ తమ వ్యాపారాలను తామే చేసుకునే విధంగా చేయూతనిస్తున్నట్లు ఫౌండేషన్ వారు పేర్కొన్నారు. ఒక్కొక్క అభ్యర్థికి కుట్టు మిషన్లు, పిండి మిల్లులు తదితర యూనిట్లను అందించామని పేర్కొన్నారు. దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ వారు ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిషరీ అయిన 14 మంది అభ్యర్థులకు యూనిట్ గ్రాంట్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రెడ్డిన్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్. శ్రీనివాస్, డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ టెరిటరీ హెడ్ సాయితేజ, దేవరకొండ క్లస్టర్ కో ఆర్డినేటర్ వినయకుమార్, నల్గొండ క్లస్టర్ కో ఆర్డినేటర్ మణికంఠ, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే బంద్ ను విజయవంతం చేయండి

**○ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



**మునగాల, అక్టోబర్ 1(జనంసాక్షి):** జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈ నెల 14న విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థల బందుకు పిలుపునిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ సేన జాతీయ కార్యదర్శి నరాల రుక్మారావు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ శుక్రవారం మునగాలలో పత్రిక ప్రకటనలో తెలిపారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు రిజర్వేషన్లు న్యాయబద్ధమైనవని, ఈ బందులో బీసీలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిలింను ఉపయోగించవద్దు
### సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిలింను ఉపయోగించడం మోటార్ ట్రాన్స్ పోర్ట్ చట్టరీత్యా విరుద్ధమని సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య అన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీపిస్తున్నట్లు తెలిపారు.బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయని, వీటిని నిర్మూలించడంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిల్మ్ ని తీసివేయడం జరిగిందన్నారు.వాహనదారులు సహకరించాలని, ఎవరు కూడా బ్లాక్ ఫిలింను ఉపయోగించవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హెల్తీపై హాస్పిటల్ వార్షికోత్సవ వేడుకలు

**ఇంకా మెరుగైన వైద్య సేవలు అందిస్తాం : మతకాల చలపతి రావు**





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల హెల్తీపై హాస్పిటల్ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో సంస్థ అధినేత మతకాల చలపతిరావు పాల్గొని మాట్లా డుతూగత నాలుగేళ్లుగా హెల్తీపై ఆసుపత్రిని ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.వైద్యం అంటే వ్యాపారం కాదని,అది సేవగా భావించి ప్రజలకు సహాయం చేయాలనే సేవా దృక్పథంతోనే ముందుకు వచ్చినట్లు తెలిపారు.పేద ప్రజలకు, ముఖ్యంగా వారి పిల్లలకు నర్సింగ్ విద్యలో సహాయం చేయడం తనకు ఎంతో ఇష్టమని చెప్పారు.దాంతోనే కొన్ని గ్రామాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తు న్నామని, హెల్తీపై ఆసుపత్రిలో కూడా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. తాను డాక్టర్ కాకపోయినా తన కూతురు డాక్టర్ మతకాల అపర్ణ న్యూరో ఫిజీషియన్, అల్లుడు డాక్టర్ హరికృష్ణ ఆర్థోపెడిక్, మతకాల శైలజ ప్రోత్సాహంతో ఇంకా మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. డాక్టర్లు గిరిధర్ నాయక్, రమేష్ నాయక్, రవి, వెంకన్న, ఉపేందర్ సింగ్, కుమార్, ఆనంద్, సుశిక్షత, నవీన్ సందీప్, రఘురాంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు సేవ చేయడమే తన సిద్ధాంతమని తెలిపారు.గత 25 ఏళ్లుగా నర్సింగ్ విద్య ద్వారా చేసిన సేవలను స్మరించుకుంటూ, హెల్తీ పై హాస్పిటల్ ద్వారా ఇప్పటి వరకు సుమారు 5వేల మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు.

## పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**మర్రిగూడ, అక్టోబర్ 10 (జనంసాక్షి)** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని కొండూరు, యర్రగండ్లపల్లి మరియు తిరుగండ్లపల్లి గ్రామాలలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో కేవీకే కంపాసాగర్ శాస్త్రవేత్తలు శు క్రవారం పత్తి మరియు వరి పంటలను సందర్శించడం జరిగింది. పత్తి పంటలో ఆకు ముడుచు తెగులు మరియు ఎండు తెగులును గుర్తించడం జరిగింది. కావున రైతులు వర్షాలు కురవడం ఆగిన తర్వాత పత్తి చేలలో వారి పంట పైతెగులు ఆశించే అవకాశం ఉన్నందున వెంటనే రైతులు స్పందించి శిలీంధ్రనాశిని మందులను సూచించిన మోతాదులో పిచికారి చేసుకోవాలి అని రైతులకు తెలియజేయడం జరిగింది. దీనికి (కార్బెండజిమ్‌మాంకోజెబ్) కాంబినేషన్ 2.5 గ్రాములు/ లీటర్.వారం రోజులలో రెండవ దఫాప్రొపికోనజోల్ 25 EC ఏ 0.1% (1 మి.లీ/లీటర్) లేదా (టెబ్యూకోనాజోల్ +ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్) కాంబినేషన్ 0.6 గ్రాము/ లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయాలని సూచించారు అలాగే ఎండు తెగులు నివారణకు రైతులు మొక్కల అడుగు భాగాలలో మొదళ్ల వద్ద కార్బెండజిమ్ లీటరు నీటికి రెండు గ్రాములు లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపిమొక్కమొదళ్ల వద్ద మందు ద్రావణం పోయవలెను.తెగులు సోకిన మొక్కలకే కాకుండా వాటి చుట్టూ ఉన్నఆరోగ్యవంతమైన మొక్కలకు కూడా ఈ మందు ద్రావణాన్ని మొక్క మొదలు భాగంలో స్ప్రేయర్ నాజిల్ తీసి పోయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ ఎన్.లింగయ్య , కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.చంద్రశేఖర్ , ప్లాంట్ పెథాలజిస్ట్ డాక్టర్ వి. దివ్యరాణి , మండల వ్యవసాయ అధికారి ఏం.సహస్, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగ స్వాతి, శ్రీలత మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



## వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు

**మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్**

**మునగాల, అక్టోబర్ 10( జనంసాక్షి):** కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్పోర్ట్ చట్టరీత్యా విరుద్ధమని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీపిస్తున్నట్లు తెలిపారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయని, వీటిని నిర్మూలించడంలో భాగం గా మండల పరిధిలో జాతీయ రహదారిపై శు క్రవారం తనిఖీలు నిర్వహించి కార్లకు ఉపయోగించే బ్లాక్ ఫిల్మ్ ను తీసివేయడం జరిగినదని తెలిపారు. ఈ విషయంలో వాహనదారులు సహకరించాలని, ఎవ్వరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దని ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ కోరారు.

# గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ పై కఠినచర్యలు తీసుకోవాలి



**దేవరకొండ, అక్టోబర్ 10 (జనంసాక్షి)** మహ్మద్ ప్రవక్త పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ముస్లింల మనోభావాలు గాయపరచిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ పై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జమియత్ - ఏ - ఉలేమా, ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో స్థానిక సిఐ పి వెంకట్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద ముఫ్తి జావిద్ హుస్సేన్ మాట్లాడుతూ భారత దేశం శాంతికి చిహ్నం లాంటిదని, మత సామరస్యానికి నిలయం అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ది కోసం మత చిచ్చు పెట్టి, తాత్కాలిక ప్రయోజనాలు పొందొచ్చు తప్ప అవి శాశ్వతంగా ఉండవన్నారు. మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు మమ్ములను బాదించాయని, ఈ వ్యాఖ్యలు బేషరతుగా ఉపసంహరించు కోవాలని, అదేవిధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై హిందూ ముస్లిం ల మధ్య విభేదాలు సృష్టించే వారిపై కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందులో భాగంగానే దేవరకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, ఇస్లాయే ముఆశరా కమిటీ అధ్యక్షులు ఖాజమైనుద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్, యండి అలీముద్దీన్, యండి కమాల్, యండి అతీఖ్,యండి జాఫర్ ఖాన్, మహ్మద్ సైఫ్, ఇలియాస్ బాబా, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**రామన్నపేట, అక్టోబర్ 10 (జనంసాక్షి):** ఈనెల 28న చౌటుప్పల్ లో జరిగే కల్లుగీత కార్మిక సంఘం నాల్గవ జిల్లా మహాసభలకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు,మండల కార్యదర్శి ఎర్ర రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ నిరంతరం గీత కార్మికుల పక్షాన పోరాడుతూ తాటి చెట్టు మీద నుండి పడి మరణించిన గీత కార్మికులకు ఎక్స్గ్రేషియా అందించాలని అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, గీత కార్మికులకు బీమా అందివ్వాలని, ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో విచ్చల వేడిగా వెలసిన బెల్ట్ షాపులను రద్దు చేయాలని, సొసైటీలో సభ్యత్వం కలిగిన ప్రతి గీత కార్మికుడికి 50 సంవత్సరాలు నిండిన వారికి 4 వేల పెన్షన్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ లో జరిగే జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కూనూరు మల్లేశం, మండల కోశాధికారి



మునికుంట్ల లెనిన్, నాయకులు బాలగోని నరసింహ, లగ్గోని యాదయ్య, బోయపల్లి రామలింగయ్య,గుండు లింగయ్య, గిరికల శంకరయ్య,వీరమల్ల ముత్తయ్య,వీరమల్ల నరసింహ, ఆకిటి స్వామి, గోపగోని గోపాల్,నరసింహ,గోపగోని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు

**హాలియా, అక్టోబర్ 10 జనంసాక్షి :** హాలియా పట్టణంలో మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు నియోజకవర్గం లోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మొక్కను నాటారు. అంతకుముందు పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గం లోని అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నోముల భగత్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించడానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలకు, అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.





## సమాచార హక్కు చట్టం అమలులో డివిజన్ ను ఆదర్శంగా నిలుపాలి

### ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది

### ఆర్డిఓ ఎస్.రమణ రెడ్డి

**దేవరకొండ, అక్టోబర్ 10(జనం సాక్షి)** పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఉద్దేశించిన సమాచార హక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ శాఖలలో సమర్థవంతంగా అమలు చేయాలనీ దేవరకొండ ఆర్డిఓ ఎస్.రమణ రెడ్డి తెలిపారు. ఆర్.టి.ఐ వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో శుక్రవారం డివిజన్ స్థాయిలో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ లోని అన్ని మండలాల ,తహసీల్దార్లు, ప్రజా సమాచార డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## బీసీ రిజర్వేషన్ల అమలుకై చేపట్టిన రాష్ట్ర బంద్ విజయవంతం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా,ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకై శుక్రవారం తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమైనట్లు తెలిపారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోబుచులాడుతున్నాయని అన్నారు.రాష్ట్ర అధికారిక లెక్కల ప్రకారం 56 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించకుండా తాత్కాలిక జీవోల ద్వారా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చడమే శాశ్వత పరిష్కార మార్గమని సూచించారు.ఆ దిశగా తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఇంచార్జ్ మడిపల్లి సాయితేజ, జిల్లా అధ్యక్షులు వర్రె అంజి, సుమన్, రవి, సాయి, లోకేష్,రఘు, ఉమేష్, వేణు, పవన్,సాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి జిల్లాలో 298 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపామని, అన్నిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోని సోమవారం లోపు ప్రారంభించాలని అన్నారు.ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, డిసిఓ పద్మ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, ఏపిడి సురేష్, ఏడిఎం బెనర్జీ, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి ఆదర్శ పాఠశాలలో పోషణ మాసం

### పౌష్టికాహారం పై అవగాహన కల్పించిన సిడిపిఓ చంద్రకళ

**వేములపల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి):** ఐసిడిఎస్,దామరచర్ల ప్రాజెక్టుపరిధిలోని వేముల పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ,కళాశాలలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ ముఖ్యఅతిథిగాహాజరై తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల బాల బాలికలకు



పోషకాహారము, మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు , మునగాకు, గోంగూర ,బచ్చలకూర, తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు,



ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు రోజువారి ఆహారంలో తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత విద్య వల్ల కలిగే లాభాలు బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు చక్కెర నూనెలు ఉప్పు ఎక్కువ తీసుకోవడం వలన కలిగే పునార్థాలను పిల్లలకు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సుజాత ,హెల్త్ సి హెచ్ ఓ ప్రవీణ్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమి రజని, హెల్త్ సూపర్వైజర్ శాంతా గ, ఏఎన్ఎం శైలజ, అంగన్వాడి టీచర్లు శశికళ, జయమ్మ, ఆశ వర్కర్ బాలురు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల ఫిర్యాదులు సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయం

○ భువనగిరి పట్టణ సీఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో పుట్టినరోజు వేడుక

○ గ్రంధాలయ శాంతి భద్రతల సమస్య పరిష్కారంపై సిఐ తో సమావేశం





**భువనగిరి, అక్టోబర్ 10 (జనంసాక్షి)** భువనగిరి పట్టణ సిఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో చైర్మన్ ఎండి అవేస్ చిస్తి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి జిల్లా గ్రంధాలయ సంస్థకు సంబంధించిన శాంతి భద్రతల సమస్యను గ్రంధాల సంస్థ పరిసర ప్రాంతాల్లో ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అనుమతులు లేని అడ్డాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడం కోసం సిఐ తో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి అవేస్ చిస్తి మాట్లాడుతూ పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమని, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను పునరుద్ధరించడం నూతనంగా తయారు చేయడం మని వారి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మునుముందు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, గుర్రాల శ్రీనివాస్, ఎండి లయక్ అహ్మద్, ఎండి సలావుద్దీన్, తాడూరి నరసింహ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, హీరేకార్ రమేష్, కేకేఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి, వడిచర్ల శరత్ యాదవ్, జాలిగం శివ తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి మండల కార్యవర్గం ఎన్నిక

**తుంగతుర్తి అక్టోబర్ 10 (జనం సాక్షి):** రిటైర్డ్ ఉద్యోగుల తుంగతుర్తి మండల శాఖ కార్యవర్గాన్ని శుక్రవారం ఆ శాఖ ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి సంతోష్,కార్యదర్శిగా పి. పుల్లయ్య, కోశాధికారిగా డి. మాధవరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బి. ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. కృష్ణారెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలుగా జి. లక్ష్మమ్మ, జాయింట్ సెక్రెటరీగా జి. సోమయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా విజయమ్మ, పబ్లిసిటీ సెక్రెటరీగా సిహెచ్. కర్ణాకర్, జిల్లా కౌన్సిలర్లుగా జి దాసు, పురుషోత్తం తదితరులు ఎంపికయ్యారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తయారు చేసుకోవాలి

## ఐసిడిఎస్‌సిడిపిఓ నిర్మల జ్యోతి



**కల్లూరు. అక్టోబర్ 10 (జనంసాక్షి)** తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకోవాలని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలో శుక్రవారం స్థానికవ్యవసాయ మార్కెట్ కమిటీహాల్ లో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో నిర్మల జ్యోతి మాట్లాడుతూ అందరికీ అందుబాటు ధరలో ఉండే ఆకుకూరలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు,ఫ్రూట్స్ ను ఉపయోగించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన ఆహార పదార్థాలు తయారు చేసుకునే విధానం గురించి వివరించారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రశంసించారు. వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించి వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. తహసీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆధునిక పద్ధతిలో ఆటపాటలతో నిర్వహిస్తున్న విద్యాబోధన అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలకు చీర,సారే, పసుపు కుంకుమ, గాజులు చలిమిడి, పూలు, పండ్లు తో ఒడి నింపి శ్రీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవోలు రత్తమ్మ, నవ్యశ్రీ హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ ఓ రాణి, సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత,భవాని, వెంకటమ్మ, సత్యవతి, రోజా, రత్నకుమారి, మల్లీశ్వరి, రాజ్యలక్ష్మి, అనురాధ అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.




# ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐద్వా నిరంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు.మహిళలకు సమాన హక్కులు, విద్య, వైద్యం, అందించాలని పోరాటాలు చేస్తుందన్నారు.మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి75 సంవత్సరాలు అవుతున్న నేటికీ మహిళల పట్ల సమాజం చిన్న చూపు చూస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైక్రో ఫైనాన్స్ వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. అనంతరం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, జిల్లా నాయకురాలు మేకనబోయిన సైదమ్మ, విజయలక్ష్మి, షేక్ ఖాజాబీ, ఇందిరాల త్రివేణి, బచ్చలకూరి మంగమ్మ, యానాల సుశీల, సుందరి రమాదేవి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

## తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ



**తుంగతుర్తి అక్టోబర్ 10 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా హడావుడిగా అసెంబ్లీలో ఆమోదించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ వర్గాలను మోసం చేసేందుకు హడావుడిగా జీవో నెంబర్ 9 ని తీసుకురావడంతో దాన్ని కోర్టు కొట్టి వేసిందని అన్నారు దీంతో మరోసారి కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని శాసనసభ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఏదో చేస్తున్నామని మాయమాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. జీవో నెంబర్ 9 ని తెచ్చింది కాంగ్రెస్ వాళ్లే మళ్లీ కోర్టులో కేసు వేయించింది కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా ప్రతిపక్ష పార్టీల పై తప్పు నెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేదని అన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# బైక్‌ను ఢీకొన్న కారు

## వ్యక్తికి తీవ్ర గాయాలు

**చౌటుప్పల్ అక్టోబర్ 10(జనంసాక్షి)**
మండల పరిధిలోని గుండ్లబావి స్టేజ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాట్రేవు గ్రామానికి చెందిన రావుల బీరప్ప బుధవారం మధ్యాహ్నం తన ఎక్సల్ ద్విచక్ర వాహనం పై గుండ్రంపల్లి నుండి కాట్రేవుకు వెళ్తుండగా గుండ్లబావి స్టేజ్ వద్దకు రాగానే, వెనుక నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన కారు బైక్‌ను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బీరప్పకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుడి బావమరిది కడగంచి శ్రీశైలం శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

## రైతులకు జీవామృతం తయారీపై

# అవగాహన కార్యక్రమం

### ఆంధ్రా లయోలా కాలేజ్ విద్యార్థుల ప్రదర్శన



**చింతలపాలెం (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, గుడిమల్కాపురం గ్రామంలో ఆంధ్రా లయోలా కాలేజ్ విజయవాడ విద్యార్థులు రైతులకు జీవామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా జీవామృతం తయారీని ప్రాక్టికల్‌గా చూపించారు. దీనికి నీరు 200 లీటర్లు,ఆవు మూత్రం 10 లీటర్లు,ఆవు ఎరువు 10 కిలోలు,బెల్లం 2 కిలోలు,సెనగపిండి 2 కిలోలు,సారవంతమైన మట్టి వంటివి ఉపయోగించారు. ఈ మిశ్రమాన్ని 200 లీటర్ల డ్రమ్‌లో వేసి,7 రోజుల పాటు రోజుకు ఒకసారి కుడి వైపుకు కలపడం ద్వారా జీవామృతం సిద్ధమవుతుందని వివరించారు. 1 లీటర్ జీవామృతాన్ని 10 లీటర్ల నీటిలో కలిపి పంటలకు వాడుకో కోవచ్చు. జీవామృతం నేల సారాన్ని పెంచి సహజ ఎరువుగా పనిచేస్తుంది. మేలు చేసే సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నేలలో నీరు నిల్వ ఉండే శక్తిని పెంచుతుంది. మొక్కలకు వ్యాధి నిరోధకతను పెంచి పర్యావరణానికి మిత్రంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో రైతు డి.జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులలో శ్రీలత,శ్రీ స్వాతికా, దివ్య సాయి రేణుక,సాయి హర్షిత, సౌమ్య, జాహ్నవి,జాహ్నవి మహర్మణి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నరేష్ (ఎస్ఎంఎస్ - హార్టికల్చర్) పర్యవేక్షించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

### మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య



**మాడ్గులపల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మాడ్గులపల్లి మండలం అభంగాపురం గ్రామ శివారులో ని రైల్వే క్రాసింగ్ క్రింద అండర్ పాసింగ్ లో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం ఉన్నదని గ్రామస్తుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందని ఎస్ఐకృష్ణయ్య తెలిపారు. అందాజ 50 నుండి 60 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి ఒంటిపై కాకి కలర్ ఫుల్ షర్ట్, లోపల కలర్ టీ షర్ట్ ,కింద బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని గుర్తుతెలియని మగ వ్యక్తి ఆచూకీ గురించి విచారించమనిఆయన తెలిపారు. అభంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ బషీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎంబీబీఎస్ సీట్లు సాధించిన సారపాక విద్యార్థినిలు

**బూర్గంపహాడ్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన పునుగు పాటి మనస్విని, యారం శ్రావణి లు ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత పొంది ఎంబీబీఎస్ సీటును సాధించిన పునుగు పాటి రాంబాబు-స్రవంతి దంపతుల కుమార్తె పునుగుపాటి మనస్విని కామారెడ్డి లో ఫ్రీ సీటు సాధించగా, యారం చంద్రపూర్ణారెడ్డి వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె శ్రావణి నల్గొండలో ఫ్రీ ఎంబిబిఎస్ సీటు సాధించగా శ్రీ వశిష్ట విద్యాసంస్థల యాజమాన్య జిల్లా బాధ్యులు ఏజీఎం ఉపేందర్ రావు, ప్రిన్సిపాల్ నవేంద్ర కుమార్ శుక్రవారం ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీట్ సాధించిన మనస్విని, శ్రావణి మాట్లాడుతూ మనకు స్పష్టమైన లక్ష్యం అనేది ఉంటే ఎంత కష్టమైనా సాధించవచ్చని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలని గుర్తించి కష్టపడి చదువుకోవాలన్నారు. కాలేజ్ ఏజీఎం ఉపేందర్ రావు మాట్లాడుతూ సారపాకలో ఒక సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థినీలు గవర్నమెంట్, ప్రయివేట్, సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ వరకు చదువుకొని హైదరాబాద్ లో శ్రీ వశిష్ట కాలేజీలో కోచింగ్ తీసుకొని నీట్ లో ఉత్తీర్ణత సాధించడం నిజంగా హర్షించదగ్గ విషయమని, ముందుగా వారి తల్లిదండ్రు లకు అభినందిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఆకాంక్షించారు. పిల్లలు అద్భుత విజయాలను సాధించినప్పుడు తల్లిదండ్రులు సంతోషిస్తారన్నారు.





# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



**ఆళ్లపల్లి మండలం అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మర్కోడు గ్రామపంచాయతీ బిసి సంఘాల ఆధ్వర్యంలో బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంఘం పెద్దలు యాసారపు బాబు తాటికొండ గోవింద చారి తాళ్లపల్లి వెంకన్న,పొదిల రాము మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చేతికి వచ్చిన బువ్వని కింద పడేశారని ఇప్పుడున్న ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతుందని తెలిపారు. ఎలక్షన్లు పెట్టుడెందుకు కోర్టు మెట్లకి 42%శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా స్టే విధించడం ఎందుకు ఇలాంటి అబద్దాలకోరు రాజకీయాలు మానుకోవాలని ఘాటుగా విమర్శించారు ప్రభుత్వాలు మారిన బీసీలను అణగదొక్కుతూనే ఉన్నారని 60 శాతం ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఎలాంటి ఉద్యమాల కైనా వెనకాడ బొమ్మని అన్నారు రెడ్డిలు 5 శాతం ఉన్న వారికే ముఖ్యమంత్రి పదవులు,మంత్రి పదవులు, ఎమ్మెల్సీ పదవులు,ఎమ్మెల్యే పదవులు, ఉన్నత స్థాయి పదవులు పొందుతున్నారని ఇది దొరల పాలన కాదని ఘాటుగా విమర్శించారు 60 శాతం ఉన్న బీసీలకు ఏమో ఏదో ఒక పదవి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు బీసీలు ఉద్యమం చేస్తే ప్రభుత్వాలు కోల్పోతాయని అన్నారు బీసీలను అనగ తొక్కేపద్ధతులు మానుకుంటే మంచిదని బీసీలు అంటే చులకనగా చూస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సద్గుణ చారి, కనకాచారి, రణం మల్లికార్జున్ రావు, రంజిత్, తాళ్లపల్లి శ్రీను, తాళ్లపల్లి రవికుమార్ బూం ణ్ణరాంబాబు, యాసారపుజనార్ధన్, యాసారపు సతీష్, తాటికొండ గోవిందా చారి, నరేందర్, సాగర్,వై సాగర్, సిహెచ్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటం

### సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్




**చౌటుప్పల్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శుక్రవారం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బండారు నరసింహ అధ్యక్షతన పార్టీ చౌటుప్పల మున్సిపల్ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని అన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు సాధించుకున్నామని అన్నారు. సిపిఎం పార్టీ ప్రాతినిధ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా గ్రామాల, మండలాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల,చిరు వ్యాపారుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పనిచేసి హక్కులు సాధించిన సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఉస్కాగుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, భావండ్లపల్లి స్వామి, తూర్పునూరు మల్లేశం, చీపురు ఈ దయ, సిలివేరు జంగయ్య, బొడ్డు అంజిరెడ్డి, మోగుదాల రాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీసీలను మోసం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

○ చర్ల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల జనంసాక్షి :**
బీసీలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక ఎన్నికలో 42 శాతం ఇచ్చినట్లు నటించి బీసీలను మోసం చేసాడు అని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ బీసీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం డ్రామలో మంత్రులు బాగా నటించారు బీసీల ఓట్లల కోసం ఇది కోర్టులో నిలబడదని తెలిసికూడ అడవుడి గా జిఒ తీసుకొచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్నట్లే కోర్టు స్టే ఇచ్చింది బీసీల ఆత్మ గౌరంతో ఆడు కొంటున్నారు బీసీలకు 42 శాతం అమలు చేసే భాధ్యత కాంగ్రెస్ పార్టీదే సాధ్యం కాని హమీలు ఇచ్చి మోసం చేయడం కాంగ్రెస్ నైజం రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని మోసం చేస్తుంది ఉద్యోగస్తులను అంగన్వాడీ టీచర్లలను రైతులను మహిళ లను చేనేత కార్మికులను ఆటోడ్రైవలను నిరుద్యోగు లను ఇలా అన్ని వర్గాల వారి ని ప్రజలను మోసం చేసారు ఇప్పుడు బీసీలను మోసం చేసారు రాష్ట్రంలో బీసీలు 80 శాతం ఉన్నారు బీసీలు ఆలోచన చేస్తే ప్రభుత్వం ఆగదు ఎలక్షన్స్ పెడితే ఓడిపోతావు అని ప్రజలు కాంగ్రెస్ పార్టీపై వెతిరేకత ఉందని స్థానిక ఎన్నికలు జరగకుండా ఉండటానికి చేసిన డ్రామ బీసీలకు నిజంగా న్యాయం చేయానికుంటే కోర్టులో కేసు ఉండేది కాదు స్టే ఉండేదు కాదు.

## పారుపల్లి విమల కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని విక్రమార్క



**మధిర, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ మాతృమూర్తి పారుపల్లి విమల ఇటీవలే దివంగతులయ్యారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పారుపల్లి విజయ్ నివాస గృహానికి వెళ్ళి పారుపల్లి విమల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొని నివాళులర్పించారు.

## జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేసిన బీసీ సంఘ నేతలు

**బూర్గంపహాడ్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక జాతీయ రహదారిపై బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ నాలుగు వారాలు పాటు ఆపడం అనేది దురదృష్టకరమని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా నాలుగు వారాలపాటు ఎన్నికల వాయిదా వేయడం తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56% బీసీ ప్రజల హక్కులను విఘాతం కలిగిస్తుందని అన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారుని, నోటి దగ్గర అన్నం ముద్దను లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో ఎంతో చైతన్యం వచ్చింది ఊరురా స్పందన తెలియజేస్తున్నారని, బీసీలు అంటే అంత చులకనగా ఉందా అని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం ఎదురు చూసాం ఈసారి జెడ్పిటిసి లుగా, ఎంపీపీలుగా, ఎంపిటీసీలుగా, సర్పంచులుగా అవకాశాలు వస్తాయని, యువత, బీసీ నాయకులు ఆసక్తిగా ఎదురుచూరన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే తగిన గుణపాఠం తెలియచేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, పినపాక నియోజవర్గం ఇంచార్జ్ నిదానపల్లి బాలకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిప్ప రాజు, విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మి సాయిరాం, పిడుగు వంశీ, వెంకటేశ్వర్లు, బిసి నాయకులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకలో పాల్గొన్న తాటి

**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి):**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో దోసపాటి రాంబాబు కుమారుడు వంశీ కృష్ణ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రం మాజీ ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు, చెరుకూరి రవి, చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, బిక్కుమల్ల సుధాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి శ్రీనివాస చారి కి పరామర్శ

❑ బిఆర్ఎస్ మండల అధక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి



**బూర్గంపహాడ్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బూర్గంపహాడ్ మండల జనంసాక్షి విలేఖరి శ్రీనివాస చారి జన్మదిన సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి ఈనెల 1న ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వారి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగి గాయాల పాలయ్యి ఆసుపత్రి నుండి విశ్రాంతి కొరకు గృహానికి చేరుకున్న ఆయనను బూర్గంపహాడ్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. శ్రీరామచంద్ర ఆశీస్సులతో త్వరగా కోలుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత నాగటి నారాయణ ఆశయాలు కొనసాగిస్తాం



**మధిర, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో కార్యకర్తగా ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా మరియు జాతీయస్థాయిలో ఎస్ టి ఎఫ్ ఐ ఉపాధ్యక్షుడిగా ఉపాధ్యాయ ఉద్యమానికి విశిష్టమైన సేవలు అందించిన అమరజీవి కామ్రేడ్స్ నారాయణ ఆశయాలను కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి నాగరాజు ఈ వీరయ్య లు అన్నారుస్థానిక ప్రాంతీయ కార్యాలయం మధిర నందు జరిగిన మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ నాగటి నారాయణ ఉపాధ్యాయ ఉద్యమానికి దిక్సూచిగా పనిచేశారని అప్పుడే వారు మనల్ని విడిచి వెళ్లి మూడు సంవత్సరాలు గడిచిందని వారి స్ఫూర్తిగా విద్యారంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ ఎం రాజు, మహమ్మద్ రఫీ, కార్యదర్శులు షేక్ లాల్ అహ్మద్, లంకా నాగేశ్వరరావు, కూరపాటి రమేష్, బొబ్బిళ్ళపాటి రమేష్, నిమ్మగడ్డ గోపీచంద్ర దితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసు ద్వారా ప్రమాదబీమా చెక్కు అందజేత

**దమ్మపేట అక్టోబర్ 10 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన తన్నీరు నాగమణి నాచారం పోస్ట్ ఆఫీస్ నందు సంవత్సరానికి 755 రూపాయలు తో "నివాబుబా" ప్రమాద బీమా పాలసీ చేశారు. ఈ క్రమంలో వరిపోలం లో పనికి వెళ్ళగా పాముకాటు తో మృతి చెందినది. నివాబుబా ఇన్సూరెన్స్ కంపెనీకి నాచారం బ్రాంచి పోస్ట్ మాస్టర్ అమీదా భాను ద్వారా అన్ని కాగితాలు పంపి 15 లక్షల ఇన్సూరెన్స్ క్లయిమ్ చెక్కు ను ఈ రోజు నాచారం గ్రామంలో ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ శ్రీ వీరభద్ర స్వామి చేతుల మీదుగా నామిని తన్నీరు లక్ష్మయ్య (భర్త)కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా పోస్ట్ పేమెంటు బ్యాంకు మేనేజర్ శ్రీ రాజేష్ కుమార్, నివాబుబా కంపెనీ మేనేజర్, పాల్వంచ మెయిల్ వర్సెల్ దుర్గాప్రసాద్, స్థానిక పోస్టు మాస్టర్, పోస్టల్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి పి సంతోష్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆగ్రో బ్యాక్టీరియా ప్లాంట్ బయోటెక్నాలజీపై సెమినార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఏ.మానస ఆగ్రో బ్యాక్టీరియా ప్లాంట్ బయోటెక్నాలజీ అనే అంశంపై బిజెడ్సీ విద్యార్థులకు వివరించారు. ఆగ్రో బ్యాక్టీరియం ప్రజాతి వల్ల కలిగే క్రమంగా క్రౌన్ గాల్ వ్యాధి హెయిర్ రూట్ వ్యాధుల ఆవిష్కరణ వలన వృక్ష జీవ సాంకేతికంలో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుంటుందని తెలిపారు. ఈ వ్యాధులు బ్యాక్టీరియా వృక్ష కణాలలో డీఎన్ఏ బదిలీ చేయగలవని అన్నారు. అనంతరం విద్యార్థులు పరీక్షలకు ప్రిపేరయ్యే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధిపతి రజిత, అధ్యాపకులు కవిత, నళిని, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ నాయకులు



**మాడ్గులపల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి):**
నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇన్చార్జీ నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలలో మాడ్గులపల్లి మండల భారత రాష్ట్ర సమితి నాయకులు పగిళ్ల సైదులు, తవిటి సైదులు, నాగరాజు తదితరులు పాల్గొని నోముల భగత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని నోముల భగత్ కుమార్ ప్రారంభించి మొక్కను నాటారు, ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించడానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలకు, అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.



## రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి



**మునగాల, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
తమ వీధి రోడ్డుని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, తమ కాలనీ రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ మునగాల గ్రామపంచాయతీ 4వ వార్డుకు చెందిన కాలనీవాసులు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ సరితకు, మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, పూర్వకాలం నుండి ప్రధాన రహదారి వెంట పద్మావతి మహిళా పార్కు నందు చెరువు కట్ట నుండి నాగులమ్మ గుడికి వెళ్లే బజారు వరకు వరద నీరు వెళ్లేందుకు అలుగు కాలువ ఉండేదని, కాలక్రమేనా నివాసాలు పెరగడంతో అలుగు కాలువపై బజారు ఏర్పడిందని, అలుగు కాలువను కొంతమంది ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో, తమ వీధి ప్రజలు నిత్యం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, రైతులు ట్రాక్టర్ పై ధాన్యం, పశువులకు గడ్డి మేత తెచ్చుకునేందుకు కూడా ఇబ్బందిపడవలసి వస్తుందని, తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువు కాలువ హద్దులను వెలికి తీసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ వీధి ప్రజలకు శాశ్వతంగా రోడ్డు సమస్యను పరిష్కరించి, రోడ్డుపై సిసి రోడ్డు వేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తంగెళ్ల యాదగిరి, తంగెళ్ల సాంబశివరావు, బత్తిని సూరి, తంగెళ్లనవీన్, తంగెళ్ల అజయ్, గుంటిపెల్లి పవన్, వెంకన్న, నాగేశ్వరరావు, జి. శివ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి) :**
మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీని వీడి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో పావిరాల మహేందర్ లత యాదవ్, బలరాం యాదవ్, దయాకర్ యాదవ్, శ్రీను యాదవ్, బందారపు రాజశేఖర్ గౌడ్, కందాల వంశీ తదితరులు పార్టీలో చేరారు. వారికీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు
# క్రీడల్లోను రాణించాలి



**చౌటుప్పల్ అక్టోబర్ 10 (జనంసాక్షి)**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని మండల విద్యాధికారి గురువా రావు, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.దశరథ్ రెడ్డిలు అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్-14, 17 , 19 మల్కంబ్ క్రీడల ఎంపికలను త్రినిటీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఒక్కో విభాగంలో 12 మంది బాల, బాలికలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి మల్కంబ్ పోటీలు వచ్చే నెల చౌటుప్పల్ త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుండి జట్లు పాల్గొననున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల, చైర్మన్ కె.వి.బి. కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ కార్యదర్శి పి. కృష్ణమూర్తి గౌడ్, మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కె. లింగయ్య, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, శోభ, బిక్కు నాయక్ , ముదావత్ గోపాల్, కిరణ్, వెంకటేష్, నరేష్, హిందూ, మంజుల , పాల్గొన్నారు.






## టీజీవో రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన కొండపల్లి శేషు ప్రసాద్

**ఖమ్మం, (జనం సాక్షి) :**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర కార్యవర్గ సమావేశం మెదక్ జిల్లా ఏడుపాయల లో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మాజీ జిల్లా కోశాధికారి శ్రీ కొండపల్లి శేషు ప్రసాద్ గారు నీ టీజీవో కేంద్ర సంఘ కార్యవర్గలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైనట్లు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి శేషు ప్రసాద్ గారికి టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర సంఘంలో ఖమ్మం జిల్లాకి ప్రాతినిధ్యం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యవర్గ సమావేశానికి ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హాజరైనారు. రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన శేషు ప్రసాద్ కి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.





# ఘనంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవ వేడుకలు

**పెన్ పహాడ్, అక్టోబర్ 10 (జనంసాక్షి) :** ఘనంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవ వేడుకలు మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఇస్ట్రాక్ సీనియర్ సైంటిస్ట్ సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి గ్రామానికి చెందిన చెరుకుపల్లి వెంకటరమణ విచ్చేసి ప్రపంచంలోని అంతరిక్ష అద్భుతాలను ముఖ్యంగా ఈ సంవత్సర థీమ్ 'అంతరిక్షంలో నివసించడం', అందుకు కావలసిన సదుపాయాలు టెక్నాలజీ ఛాలెంజెస్ గురించి విద్యార్థిని, విద్యార్థులకు పవర్ పాయింటవ్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఉపగ్రహాల ప్రయోగ ప్రక్రియ, రాకెట్ సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన విజయాలు వంటి అంశాలపై వివరించారు. విద్యార్థుల సందేహాలను సహనంగా తీర్చుతూ, వారిలో సైన్స్ పట్ల ఆసక్తి శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా తెలిపారు. ప్రిన్సిపల్ కోడి లింగయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో విజ్ఞాన పరిష్కరణ పెంచి భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాలలో పునాదులు వేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థినీ, విద్యార్థులకు అంతరిక్షంపై ఆసక్తి సైన్స్ పట్ల ప్రేమ ఇస్రో శాస్త్రవేత్తల పట్ల గౌరవం పెంచిందని అందరూ స్మరణీయంగా స్ఫూర్తిదాయకంగా గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరకంటి రవి, మండల నోడల్ ఆఫీసర్ వస్రం నాయక్, ఉపాధ్యాయులు కే. గురుచరణ్, పి. క్రాంతి కుమార్, భాస్కర్, విద్యార్థి, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు...

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

## తిప్పర్తి సహకార సంఘం కార్యదర్శి బిక్షపతి

**మాడ్గులపల్లి అక్టోబర్ 10 (జనంసాక్షి):**
మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామంలో తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.. ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను వరి ఎ గ్రేడ్ రకానికి క్వింటాలు కి రూ 2389, గాను,సాధారణ రకానికి రూ 2369, గాను కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సహకంగా క్వింటాల్ కి రూ 500 లు బోనస్ ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులందరు కనీస మద్దతు ధరను పొందాలంటే తప్పనిసరిగా నాణ్యత ప్రమాణలను పాటించాలని తేమ శాతం 17 శాతం ఉండే విధంగా చూసుకొని వడ్లలో తాలు లేకుండాచూసుకోవాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల అమలను అడ్డుకుంటున్న కేంద్రం

○కేంద్రంపై రాష్ట్రం ప్రభుత్వం ఒత్తిడి తేవాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,(జనంసాక్షి)**
బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురు ద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తుచేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదన్నారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజాప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజాప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లుఅడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టు కు వెళ్లడమా,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా,పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలునిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.



### సుప్రీం కోర్టు న్యాయ మూర్తిపై దాడికి నిరసనగా

# 13 వ తేదిన ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

**భువనగిరి, అక్టోబర్ 10(జనంసాక్షి)**
భువనగిరి పట్టణం లోని మహనీయ డా,,బాబు జగ్జీవన్ రామ్ భవన్ లోఎమ్మార్పియస్ అనుబంధ సంఘాల యాదాద్రి భువనగిరి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ జిల్లా స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్ పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజె పై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టెందుకు భారత సమాజం సిద్ధం కావాలని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 13 ఎం ఆర్అ పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని ప్రజా స్వామిక వాదులు పెద్దఎత్తున తరలి రావాలని అన్నారు. 17 న అన్ని మండలల్లో ఛలో తహసీల్దార్ కార్యాలయాల కార్యక్రమం 22 న ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షత వహించగా ఈ సమావేశంలోజిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగదళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య,,జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,నాయకులు బండారి శివశంకర్ మాదిగ,సోలిపేట రామస్వామి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, కందుల నర్సింగ్ రావ్ మాదిగ,పుల్లూరి రవి మాదిగ, గట్టు రాములు మాదిగ, జాలపు సిద్దా రెడ్డి, సూరారం రాజు మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, బాలేంల నరేష్ మాదిగ, నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

సీజెపై దాడి అంటే భారత రాజ్యాంగం పై

## జరిగిన దాడిగా భావిస్తున్నాం

ముఖ్య అతిథి ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ



# ఉట్లపల్లి గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారం



❑తీవ్రంగా గాయపడ్డ ఆరుగురు బాధితులు

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,( జనంసాక్షి)**
మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురిని తీవ్రంగా గాయపరిచాయి. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. మూడు పిచ్చి కుక్కలు గ్రామంలో ఏదేచ్ఛగా విహరిస్తూ వీధులవెంట వెళ్లే వారిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన కామల్ల మంగమ్మ, షేక్ గౌస్ లు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గమనించిన గ్రామస్తులు కొందరు కర్రలతో పిచ్చికుక్కలను తరిమి వేశారు. దీంతో గ్రామంలో తీవ్ర భయాందోళనలు చోటు చేసుకున్నాయి. ఇంటి నుండి బయటకి రావాలంటే గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద నివారించాలంటూ గ్రామస్తులు కార్యదర్శి నరేష్ కు ఫిర్యాదు చేశారు. దీంతో పశు వైద్యాధి కారులతో మాట్లాడి వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ చేయిస్తానని గ్రామ కార్యదర్శి హామీ ఇచ్చారు.



# ఆస్థి కోసం కన్న తండ్రినే కడతేర్చాలని చూసిన కసాయి కొడుకులు

## నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజశేఖర్



**పెన్ పహాడ్, అక్టోబర్ 10.(జనంసాక్షి) :**
ఆస్థికోసం కన్న తండ్రినే కడతేర్చాలని చూసిన కసాయి కొడుకులు మండలంలో చోటుచేసుకుంది. సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మెగ్యతండ గ్రామానికి చెందిన అంగోతు కురువాకు సుమారు 24 సం.ల క్రితం కోటమ్మతో వివాహం అయినది.వీరికి ఇద్దరు కొడుకులు పెద్దకొడుకు పవన్ కల్యాణ్ (24) చిన్న కొడుకు ప్రవీణ్ కుమార్(22), కోటమ్మకు అక్రమసంబంధం ఉన్నదని భావించి అంగోతు కురువా తన భార్యతో గొడవలు పెట్టుకొని గత 4 సం.ల నుండి ఇద్దరు వేరు వేరు గా కోటమ్మ శాంతినగర్ సూర్యాపేటలో కురువా మెగ్య తండాలో నివాసం ఉంటున్నారు. కొడుకులిద్దరూ వారి అమ్మ దగ్గర ఉంటున్నారు.అంగోత్ కురువా కు ఆరు ఎకరాల వ్యవసాయ భూమిని తన కొడుకులకు పంచి ఇవ్వకుండా వ్యవసాయం చేసుకుంటూ కొంత భూమిని అమ్మాలని అనుకుంటూ ఉండగా, కురువా బ్రతికి ఉంటే భూమి వారికి దక్కదు అని ఉద్ధేశ్యం తో కోటమ్మ ఆమె ఇద్దరు కొడుకులు కలిసి కురువాను చంపాలని ఉపాయం పన్ని ఈ నెల ఏడవ తేదీన మధ్యరాత్రి 12.30 గంటల సమయంన కురువా కొడుకులు పవన్ కళ్యాణ్,ప్రవీణ్ కుమార్ లు కలిసి కురువా ఇంటికి వెళ్ళి,కరువా నోట్లో గుడ్డ కుక్కి,కళ్ళకు గంతలు కట్టి అతడినీ ఇనుప రాడ్, కర్రతో రెండు కాళ్ళపై, చేతులపై ఎడమ దవడ పై ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపే ప్రయత్నం చేసినారు. చుట్టుపక్కలి వారు వస్తారనే భయంతో వాళ్ల తండ్రి కురువా ని బైక్ పై గవర్నమెంట్ హాస్పిటల్ సూర్యాపేటలో చేర్పించి అక్కడ నుండి పారిపోయారు.ఇట్టి విషయంలో ముగ్గురిపై హత్యాప్రయత్నం కేసు నమోదు చేసి సీఐ రాజశేఖర్ పరిశోధన చేస్తుండగా నిన్న ఉదయం కొడుకులిద్దరూ మెగ్యతండకు వచ్చారనే సమాచారం రాగా వెంటనే వారిని పట్టుబడి చేసి ఇద్దరిని రిమాండ్ కు పంపినైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది రాజు, సైదయ్య, పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

❑ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణయాదవ్



**మునగాల, అక్టోబర్ 10(జనంసాక్షి):**
తెలంగాణలో బీసీలను మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని కోదాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణలో 15 శాతం ఉన్న ఓసీకు ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పటికీ బీసీ రిజర్వేషన్ల పై కోర్టుకి వెళ్ళడం ఎంతవరకు సమంజసం అన్నారు. తెలంగాణలో బీసీలు 56 శాతం మంది జనాభా ఉండి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఉద్యోగాల్లో కూడా మా వాటా మాకు వచ్చేలా ఉద్యమం చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీనే రెడ్డి సంఘం వాళ్ళతో కోర్టు లో కేసు వేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి తప్పుడు వ్యాఖ్యలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, ఆరు గ్యారెంటీలు అమలు వంద రోజులని చెప్పి నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్నా అమలు కాలేదన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్టీ పరంగనైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ నెల 14న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బందుకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు.

## వగ్గు యల్లయ్య లేని లోటు

# కుటుంబానికి తీరనిలోటు

**మృతదేహం వద్ద సంతాపం తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు**

పెన్ పహాడ్, అక్టోబర్ 10 (జనం సాక్షి) :
వగ్గు ఎల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వగ్గు యల్లయ్య(39) అనారోగ్యంతో శు క్రవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు యల్లయ్య పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. యల్లయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నివాళులర్పించినవారిలో వగ్గు శంకర్, నందిపాటి పెరమయ్య, చనగాని రాంబాబు గౌడ్, వగ్గు సైదులు, వగ్గు రవి, కత్తి రవీందర్, వగ్గు నాగయ్య, షేక్ సైదులు, నెమ్మాది లింగయ్య, ఒగ్గు భరత్ కుమార్, వగ్గు అంజయ్య, మున్న కొమ్ములయ్య, వగ్గు గడ్డేయ్య, వగ్గు బిక్షం తదితరులు ఉన్నారు...






# దిష్టిబొమ్మ దహనం

**జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న, రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల, దిష్టిబొమ్మను దహనం చేసి"నిరసన" కార్యక్రమం**

**భువనగిరి, అక్టోబర్ 10(జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న, రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల, దిష్టిబొమ్మను దహనం చేసే "నిరసన" కార్యక్రమాన్ని చేపట్టడంతో,అక్కడికి పోలీసులు వచ్చి నిరసన కార్యక్రమాన్ని అడిసెంబర్ వారు అడ్డుకోవడం జరిగింది. కొద్దిసేపు తోపులాట మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బీసీ నాయకులకు పోలీసులకు మధ్యన కొంత వాగ్నివాదం కూడా ఏర్పడింది. స్థానిక ఎన్నికలను నిలిపి వేయడం తో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్ , గాజుల క్రాంతి కుమార్, తురకపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, వడిచర్ల కృష్ణ యాదవ్, నాయకుడు పిట్టల బాలరాజ్ ముదిరాజ్, సిరికొండ శివకుమార్ రజక, రత్న రాజు వంజరి, రామకృష్ణ యాదవ్,తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా డీసీపీ కి వినతిపత్రం ఇచ్చిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు



**భువనగిరి, అక్టోబర్ 10(జనంసాక్షి)**
లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి కోయ గోండుల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్యా.వత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ప్రజాస్వామ్యంలో ఏదైనా ఉంటే కోర్టులు, లా అండ్ ఆర్డర్ నీ గౌరవించి సమస్యలను పరిష్కరించుకోవాలి, కానీ వ్యక్తిగత తగదాలకు పోవద్దని రాజ్యాంగం సూచిస్తుంది, దాన్ని అధిగమించి మదమెక్కి రాజకీయ నాయకుల ముసుగులో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అరుణ్ నాయక్,బొమ్మలరామారం మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్,గిరిజన విద్యార్థి బొమ్మల రామారం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు సుధాకర్ నాయక్,శంకర్ నాయక్, భాస్కర్ నాయక్,శివా నాయక్, మహేష్ నాయక్, హరి, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కి సమస్యలపై వినతిపత్రం

## లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు


**భువనగిరి, అక్టోబర్10( జనంసాక్షి)**
లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, జిల్లాలో గ్రామాల్లో, పల్లెల్లో, మాదకద్రవ్యాల గురించి యువత చెడిపోతున్నారు, అలాగే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి,కోయ, గొందుల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ %ూ% యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ప్రజాస్వామ్యంలో ఏదైనా ఉంటే కోర్టులు, లా అండ్ ఆర్డర్ నీ గౌరవించి సమస్యలను పరిష్కరించు కోవాలి, కానీ వ్యక్తిగత తగదాలకు పోవద్దని రాజ్యాంగం సూచిస్తుంది, దాన్ని అధిగమించి మదమెక్కి రాజకీయ నాయకుల ముసుగులో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అరుణ్ నాయక్, బొమ్మలరామారం మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్,గిరిజన విద్యార్థి బొమ్మల రామారం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు సుధాకర్ నాయక్,శంకర్ నాయక్, శివా నాయక్, మహేష్ నాయక్, హరి, తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ బోధన పట్ల విద్యార్థులు ఆకర్షితులవుతున్నారు ..!

## మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ బాలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 10,( జనంసాక్షి)**
డిజిటల్ బోధన విధానం పట్ల విద్యార్థులు ఆసక్తి పెరిగి ఆకర్షితులవుతున్నారని మిర్యాలగూడ ఎంఈఓ లావూరి బాలు నాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు కోర్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులకు ఏ ఐ కృత్రిమమేధస్సు, పైథాన్, ఆడినో, యునో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు.ఈ ఈ శిక్షణ విద్యార్థులకు విద్యాబోధనలో ఎంత గానో ఉపయోగపడు తుందన్నారు.పూర్వం పాఠశాలల్లోచదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయగూరలు, జంతువులు,పక్షుల గురించి పాఠాలు చెప్పేట ప్పుడు వాటిని తెప్పించి వారికి చూపించేవారన్నారు. కూడికలు,తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరించేవారు. అలా చెబితే పిల్లల మనసుకు హత్తుకుంటుందన్న అంచనాతో అప్పట్లో బోధన కొనసాగేదన్నారు. తర్వాత పుస్తకాలు వచ్చాక ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా వివరిస్తున్నా కొంతమంది పిల్లలు అర్థం చేసుకోలేకపోతున్నారన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు చదవడమే రావడం లేదన్నారు. వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాలా ఆసక్తి చూపిస్తున్నా రన్నారు.శిక్షణలో రిసోర్స్ పర్సన్ లుగా వై. మాధవి, డి.ఉమారాణి,పి. జ్యోతి,సువర్ణ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి,సంతోష్,స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్ రెడ్డి, రాంరెడ్డి, సునంద, పార్వతి,నాగలత,పద్మ, వెంకటమహేశ్వర్,శేఖర్ రెడ్డి,పుష్ప తదిరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి

## ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో పొట్టిశ్రీరాములు సెంటర్, రాఘవ ప్లాజా, వాణిజ్య భవన్ సెంటర్ లలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్లపై వ్యాపారాలను జిల్లా ఎస్పి నరసింహ శుక్రవారం పరిశీలించారు.రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహించే వారు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా వ్యాపారాలు సర్దుబాటు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వ్యాపారులు ఎవరు కూడా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు.ట్రాఫిక్ సమస్యలను నివారించడం కోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా కృషి చేస్తుందని, ప్రజలు సహకరించాలని కోరారు.ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వాహనాలు నిలుపవద్దని కోరారు.ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులు చట్టం కల్పించే హక్కులను

# సద్వినియోగం చేసుకోవాలి

## న్యాయమూర్తి సుజయ్

**మిర్యాలగూడ,అక్టోబర్ 10,( జనం సాక్షి )**
మానసిక వికలాంగులకు సైతం చట్టం అనేక రకాల హక్కులను చట్టం కల్పిస్తుందని మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణం రవీంద్ర నగర్ లోని ఆశాజ్యోతి అసోసియేషన్ ఫర్ డిసబిలిటీస్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానసిక వికలాంగుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, వారికి దక్కాల్సిన వాటికి అడ్డుపడ్డా శిక్షార్హులవుతారు అన్నారు. సమాజం మానసిక వికలాంగులను ఆదరించాలన్నారు. విధి వంచనకు గురైన మానసిక వికలాంగులను ఆదరిస్తున్న ఆశాజ్యోతి అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ధూపాటి మట్టయ్య, మేక కుమార్ రెడ్డి, రాజశేఖర్ నాయక్, రాయరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

